AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు,
నియోజకవర్గం ఇన్చార్జిలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.
యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్ : 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 236 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 04 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## కేంద్రం నుంచి 'వరద సాయం'పై కిషన్ రెడ్డి స్పష్టత

ఏపీ/ తెలంగాణ(**అఖండ భూమి**)




## మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో కొనసాగుతున్న విజయవాడలో సహాయక చర్యలు

విజయవాడ (**అఖండ భూమి**)




## తెలుగు రాష్ట్రాల్లో భారీ వరదలు.. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి విరాళాలు ప్రకటిస్తున్న సినీ ప్రముఖులు..

### ఏపీ డిప్యూటీ సీఎం రూ. కోటి విరాళం

అమరావతి /తెలంగాణ (**అఖండ భూమి**)

తెలుగు రాష్ట్రాల్లో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ నుండి సెలబ్రిటీలు ఒక్కొక్కరుగా విరాళాలు ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఇండస్ట్రీ నుంచి పలువురు సెలబ్రిటీలు విరాళాలు ప్రకటించారు. ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు భారీ విరాళాన్ని ప్రకటించారు.

సినీ నటుడు నందమూరి బాలకృష్ణ తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల చొప్పున విరాళం

జూ.ఎన్టీఆర్ ఇరు రాష్ట్రాల సీఎం సహాయనిధికి చెరో రూ. 50 లక్షల చొప్పున కోటి విరాళం..

విశ్వక్ సేన్ రూ. 5 లక్షల చొప్పున రూ. 10 లక్షల విరాళం..

రూ.15 లక్షల చొప్పున సిద్ధూ జొన్నలగడ్డ రూ. 30 లక్షల విరాళం..

రూ.25 లక్షల చొప్పున రూ.50 లక్షలు ప్రకటించిన త్రివిక్రమ్ , రాధాకృష్ణ, నాగవంశీ..

రూ. 5 లక్షల చొప్పున రూ.10 లక్షల విరాళం ప్రకటించిన దర్శకుడు వెంకీ అట్లూరి..

ఏపీ సీఎం సహాయనిధికి రూ.25 లక్షలు విరాళం ప్రకటించిన అశ్వినీదత్

# వరద సహాయక చర్యల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- బాధితులను ఆదుకునేందుకు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాం
- ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు
- సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

విజయవాడ:(**అఖండ భూమి**)




క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. విపరీతంగా వచ్చిన వరదతో మూడు రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారిని ఇబ్బందుల నుండి బయటకు తెచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా. 6 హెలికాప్టర్లు, 30 డ్రోన్లు తెప్పించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. 179 సచివాలయవాల పరిధిలో...ఒక్కో సచివాలయానికి ఒక సీనియర్ అధికారిని నియమించాం. బాధితుల వద్దకు ట్రాక్టర్లు, వ్యాన్లు, ప్రొక్లెయిన్లు, బోట్లు...ఎలా వెళ్లడానికి సాధ్యమైతే ఆ విధంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాం. 32 మంది ఐఏఎస్ అధికారులు విధుల్లో ఉన్నారు. 10 జిల్లాల నుండి బాధితుల కోసం ఆహారం తెప్పిస్తున్నాం. మూడు పూటలా బాధితులకు ఆహారం అందిస్తున్నాం. చివరి వ్యక్తి వరకూ సాయం అందిస్తాం. నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు...ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను...వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం. ఒక్కో బోటులో నలుగురు సిబ్బంది, ఒక ఆక్టోపస్, ఒక గ్రేహౌండ్ ఉ

## 'సీఎం పై బురద జల్లడం మానుకోండి'..

2



విజయవాడ (**అఖండ భూమి**)

ఏపీలో గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు వరద బాధితులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటోంది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

## తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సం..

### మొత్తం 37 మంది మృతి

ఆంధ్రప్రదేశ్ /తెలంగాణ

(**అఖండ భూమి**)

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు, ఆ తర్వాత వచ్చిన వరదలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. రెండు రాష్ట్రాల్లో ఇంకా పలు ప్రాంతాలు ముంపులోనే ఉన్నాయి.

విజయవాడ, ఖమ్మంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెండు రోజులుగా జలదిగ్బంధంలో వేల




## వరద బాధితుల కోసం అధికారులకు సీఎం రేవంత్ కీలక విజ్ఞప్తి

తెలంగాణ(**అఖండ భూమి**)

తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి ఖమ్మం అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులు ఖమ్మం వరద ప్రాంతాల్లో పర్యటించారు. వరద బాధితులకు అండగా ఉంటామని పర్యటనలో హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆయన ఎక్స్ వేదికగా పర్యటనకు సంబంధించిన ఓ వీడియో నెటిజన్లు, ప్రజలతో పంచుకున్నారు. ప్రకృతి విధ్వంసంలో ప్రజా జీవనం అతలాకుతలం




## వైఎస్ జగన్‌కు తెలియకుండానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా?




అమరావతి (**అఖండ భూమి**)

ఏపీ రాజకీయాల్లో బాలీవుడ్ నటి జెత్వానీ కేసు ప్రకంపనలు రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జెత్వానీ కట్టడి చేయడానికి మాజీ సీఎం జగన్, పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్ కలిసి ప్లాన్ చేశారని వైఎస్ షర్మిల ఆరోపించారు. యాక్టింగ్ ఫీల్డ్‌లోకి వచ్చి ఎదగాలనుకున్న జెత్వానీని మానసికంగా వేధించారని చెప్పారు. కేసు పెట్టాలనుకున్న ఆమెను నిర్బంధించి వేధించారని షర్మిల పేర్కొన్నారు. ఉన్నత కుటుంబానికి చెందిన జెత్వానీని ఇక్కడికి తీసుకొచ్చి

## తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు!

2

అమరావతి /తెలంగాణ (**అఖండ భూమి**)

రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించడం వల్ల జన జీవనం స్తంభించిపోయింది. దీంతో వరద బాధితులను ఆదుకోవాలని రెండు రాష్ట్రాల సీఎంలు అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు సూచించారు. అసలు విషయంలోకి వెళితే..రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని

## ఏపీలో వరద బీభత్సం..

### ముంపు ప్రాంతాల్లో డీజీపీ సహాయక చర్యలు

విజహయవాడ (**అఖండ భూమి**)

గత మూడు రోజుల నుంచి రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రహదారులు చెరువులను



# వరద సహాయక చర్యల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ంటారు. సరిగా పనిచేయని పోలీసులను కూడా హెచ్చరిస్తున్నా...ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదు. రెండు రోజులుగా వరద బాధిత ప్రజలు పడుతున్న బాధలు నేను నేరుగా చూశాను. బిడ్డను బతికించుకోవడానికి భార్యను భర్త వదిలి రావాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంట్లోకి నీళ్లతో పాటు పాములు వచ్చి చేరుతున్నాయి...దీంతో భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి కుటుంబం బాధలో ఉంది..మానవతా దృక్పదంతో పని చేద్దాం. బాధితులు కూడా ఐవీఆర్ఎస్ కాల్ కు సరైన సమాధానం ఇవ్వండి. ఎక్కడ ఆహారం అందలేదో అక్కడికి అధికారులను పంపుతాం. విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. మూడు రోజులుగా వదర ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నా....ఇక నుండి ఎవ్వరు పని చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయి. మానవతా దృక్పదంతో పనిచేసే ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకుందాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులు ఒడ్డి కాపాడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదు. బాధితుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం. బాధితులంతా సంయమనం పాటించాలి...అరగంట ఆలస్యమైనా అందరికీ న్యాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రజలకు కూడా పిలుపునిస్తున్నా...సమాజంలో బాధ్యత కలిగిన మనం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఏ విధంగా సాయం అందిస్తారో మీ ఇష్టం. సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భోజనం అందిస్తారా, నిత్యావసర సరకులు అందిస్తారా, పరామర్శించి ధైర్యం చెప్తారా...ఏదైనా మీ శక్తి మేరకకు చేయండి. సమాజం బాగుంటేనే మనం బాగుంటాం. మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నాం.

### వారిది చెత్త రాజకీయం

కొందరు చెత్త రాజకీయాలు చేయకుండా ప్రజాహితం కోసం పనిచేయాలి. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. అధికారులు బాధ్యటాయితంగా పనిచేయాలి. సహాయకచర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కుట్రలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సాహించేది లేదు.

మీడియా ప్రతినిధులు కూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి...తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సమంజసం కాదు. పెద్ద ఎత్తున నీటి ట్యాంకులు తెప్పించి పరిసరాలు శుభ్రం చేస్తాం. మరో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లు వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి...అధికారులు పని చేయడం మానేశారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా పంపించాం. ఇప్పటికే జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం. సరిగా పని చేయకపోతే ఎవరినీ ఉపేక్షించం. మంత్రులు కూడా సరిగ్గా పనిచేయకపోయినా చర్యలు తీసుకుంటాం.

మన కుటుంబ సభ్యులు ఒకరు చనిపోతే మనం ఎలా బాధపడతామో అధికారులు కూడా ప్రజల బాధల పట్ల అదే విధంగా ఆలోచించాలి. ఎన్నో ఘటనలు చూశాను...అందుకే నాకు బాధ కలిగింది. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీలో సమస్య అంటూ మాట్లాడుతున్నారు. సిగ్గుంటే ఇలా మాట్లాడతారా.?%ు% రాజకీయ ముసుగులో నేరస్తులుగా ఉండేవారు మా అటెన్షన్ డైవర్ట్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లపైనా విచారణ చేస్తాం. బోట్లు తగిలిన చోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్ ని చంపి నారాసుర రక్త చరిత్ర అని నాపై వార్తలు రాసిన వాళ్లపై ఇలాంటి అనుమానులు ఎందుకు రావు.? తప్పులు జరక్కుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది..దుర్మార్గుల నుండి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏస్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పని చేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా.

### 5 నిమిషాలు షో చేసి వెళ్లారు

నిన్న ఐదు నిమిషాలు జగన్ వచ్చి షో చేశారు. కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారమైనా అందించారా.? ఒక్కరినైనా రక్షించారా..కనీసం పలకరించారా.? వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. అంతర్జాతీయ డ్రగ్ మాఫియా డాన్ ఎస్కో బార్ కూడా జగన్ లాగే వ్యవహరించేవారు. వీఆర్ లో పెడితే పని చేయరా...జీతం తీసుకోవడం లేదా.? ప్రజలు ఉంటేనే మనం ఉంటాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కొందరు మీనవేషాలు లెక్కిస్తున్నారు. నేను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు సాయం అందించాలని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో కొందరు అధికారులు పని చేయడం లేదని బాధితులు చెప్తున్నారు. హుద్ హుద్ సమయంలో చేసిన సేవలను నాడు ప్రధాని చూసి అభినందించారు. ఈ వరదలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇక్కడే ఉండి పని చేస్తున్నాం. మూడు రోజులు బిడ్డకు పాలు అందకపోతే ఏ తల్లిదండ్రులైనా బాధపడతారు..అందుకే మానవతా దృక్పందంతో పని చేయాలని చెప్తున్నా. రేపటిలోగా సరిగా పని చేయని అధికారులు తీరు మార్చుకోకపోతే ఇక ఆ తర్వాత మీరే చూస్తారు' అని సీఎం హెచ్చరించారు.

# 'సీఎం పై బురద జల్లడం మానుకోండి'..

వైసీపీ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వరద బాధితులకు నేరుగా సాయం అందిస్తున్న సీఎం చంద్రబాబు పై వైసీపీ బురద జల్లడం మానుకోవాలని టీడీపీ రాష్ట్రాధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. గత ఐదేళ్లుగా బుడమేరును గాలికొదిలేసిన వైస్ జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎంగా ఉన్న ఐదేళ్లలో సాయంత్రం 5 గంటల తర్వాత జగన్ ఏనాడు బయటకు రాలేదని చెప్పారు. చంద్రబాబు ఇంటి కోసం బుడమేరు నీటిని డైవర్ట్ చేశారని జగన్ చెప్పడం ఆయన తెలివి తక్కువతనానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. వరద బాధితులకు ప్రభుత్వం సహాయం అందించడం లేదనే వైసీపీ నేతల విమర్శలపై ఆయన తాజాగా స్పందించారు. రెండు రోజులుగా సీఎం చంద్రబాబు ప్రజల మధ్యే ఉన్నారని తెలిపారు. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నాం అని ఆయన పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు !

విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గుంటూరు, బాపట్లకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ, యానాం, ఏలూరు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సం..

## మొత్తం 37 మంది మృతి

మంది ప్రజలు చిక్కుకుపోయారు. ప్రస్తుతం %NDRF, SDRF% బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. ఇదిలా ఉండగా.. మొత్తంగా ఈ వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల్లో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏపీలో 20 మంది మృతి, తెలంగాణలో 17 మంది మృతిచెందారు. ప్రస్తుతం 176 పునరావాస కేంద్రాల్లో 41,927 మంది వరద బాధితులు ఉన్నారు. ఏపీలో 171 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. హెలికాప్టర్లు, డ్రోన్లతో బాధితులకు ఆహారం పంపిణీ చేస్తున్నారు. మనుషులతో పాటు ఏపీలో వరదలకు 136 పశువులు, 59,700 కోళ్లు మృతి చెందాయి. 1,808 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రోడ్లు ధ్వంసమయ్యాయి. 1,72,542 హెక్టార్లలో వరి పంట నీటమునిగింది. 14,959 హెక్టార్లలో ఉద్యాన వన పంటలకు నష్టం కలిగింది. ఇంకా వరద ముంపులోనే ఖమ్మంలోని పలు కాలనీలు ఉన్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## వరద బాధితుల కోసం అధికారులకు సీఎం రేవంత్ కీలక విజ్ఞప్తి

అయినప్పుడు ముఖ్యమంత్రి క్షేత్రానికి వస్తే ఒక భరోసా. వ్యవస్థలు పరుగులు పెట్టి పని చేస్తాయన్న నమ్మకం. ఇళ్లు వాకిళ్లు కోల్పోయిన బాధితులకు సహాయం దక్కుతుందన్న ఆశ.. ఆ నమ్మకం ఇవ్వడానికే తిరిగి జీవితం పట్ల ఆశ చిగురింప చేయడానికి రెండు రోజులు ప్రజల మధ్య గడిపాను. చివరి బాధితుడికి న్యాయం జరిగే వరకు ఆఖరి నిస్సహాయుడికి కూడా సాయం దక్కే వరకు అధికార యంత్రాంగం అవిశ్రాంతంగా పని చేయాలని, వరద బాధిత ప్రజలను ఆదుకోవాలి.. అని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ కోరారు.

# కేంద్రం నుంచి 'వరద సాయం'పై కిషన్ రెడ్డి స్పష్టత

వరదలతో అతలాకుతలం అయిన రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్రానికి నివేదికలు రాకపోయినా నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ, తెలంగాణ వరదలపై కేంద్రానికి నివేదికలు వచ్చాయని స్పష్టం చేశారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులను ఆదుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు సహాయ చర్యలు కొనసాగించేలా, వారికి అందుబాటులో ఉండాలని పార్టీ శ్రేణులను కిషన్ రెడ్డి ఆదేశించారు. వరద బాధితులను ఆదుకునేలా, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తున్న కార్యకర్తలను అభినందించారు. వారి సేవలు కొనసాగించాలని సూచించారు. గత మూడు రోజులుగా కురిసిన వర్షాలు, వరదల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు పలువురు మృతిచెందడం, ప్రజల ఆస్తులు ధ్వంసం కావడం, పెద్దఎత్తున రైతుల పంటపొలాలు దెబ్బతినడంపై విచారం వ్యక్తం చేశారు.

# మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో కొనసాగుతున్న విజయవాడలో సహాయక చర్యలు

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు. బుడమేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో విజయవాడలోని పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సమాచారం అందుకున్న సీఎం చంద్రబాబు నాయుడు హుటాహుటిని అక్కడకు చేరుకుని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ క్రమంలో విజయవాడ వరద బాధితులకు సహాయక చర్యలు మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. కాగా ఈ రోజు సహాయక చర్యల్లో ఆరు హెలికాప్టర్ ద్వారా ఆహారం, త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. అలాగే బోట్లు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహార సరఫరా చేస్తున్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విజ్ఞప్తి మేరకు జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి ప్రత్యేక హెలికాప్టర్‌లో 2,500 ఆహార పొట్లాలు చేరవేశారు. విజయవాడ పరిధిలో వరద ముంపుకు గురైన 32 వార్డుల్లో సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంత్రి లోకేష్ పిలుపు మేరకు సహాయ చర్యల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడ పార్టీ శ్రేణులు చేరుకొని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం అందిస్తున్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 70 పునరావాస కేంద్రాల్లో 14,452 మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. కాగా ఈ సహాయక చర్యలను మొత్తం మంత్రి నారా లోకేష్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# వైఎస్ జగన్‌కు తెలియకుండానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా?

అరెస్టు చేశారని ఫైరయ్యారు. ఈక్రమంలో మాజీ సీఎం జగన్ పై ప్రశ్నల వర్షం కురిపించింది. వైఎస్ జగన్‌కు తెలియకుండానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా? అని షర్మిల ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న జగన్ బాలీవుడ్ నటికి జరుగుతున్న అన్యాయంపై ఎందుకు ఆలోచించలేదు? అని ప్రశ్నించారు. సజ్జన్ జిందాల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని జగన్ గొప్పగా చెప్పుకున్నారని గుర్తు చేశారు. జిందాల్‌కు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను జగన్ ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటి జెత్వానీకి అండగా ఉండి, ఆమె కోసం పోరాడేందుకు తాను సిద్ధమని వైఎస్ షర్మిల వ్యాఖ్యనించారు.

# ఏపీలో వరద బీభత్సం..

## ముంపు ప్రాంతాల్లో డీజీపీ సహాయక చర్యలు

తలపిస్తున్నాయి. పలు చోట్ల వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను అధికారులను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో నేడు(మంగళవారం) ముంపు ప్రాంతాల్లో డీజీపీ పర్యటిస్తున్నారు. డీజీపీ ద్వారాక తిరుమల రావు సింగ్‌నగర్‌లో సహాయక చర్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆహారం పంపిణీ దగ్గర మూకుమ్మడిగా రావడంతో..కొంత ఇబ్బంది కలిగిందని తెలిపారు.వరదలో గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించామని ఆయన పేర్కొన్నారు. గాయపడ్డవారిలో ఇద్దరు మృతి చెందారని తెలిపారు. సాయంత్రానికి వరద తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రతి ఇంటికి ఆహారం పంపిణీ చేస్తున్నామని డీజీపీ ద్వారకా తిరుమల రావు తెలిపారు

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం.. గంటగంటకు పెరుగుతున్న వరద ఉధృతి

ఏలూరు:**(అఖండ భూమి)**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద ఉధృతి గంట గంటకు పెరుగుతుంది. మహారాష్ట్రలోని నాశిక్‌లో గత వారంగా కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉరకలేస్తోంది. భద్రాచలం వద్ద గంటకు అడుగు చొప్పున వరద నీరు పెరుగుతుండడంతో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. భద్రాచలం వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు 32.40 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం గంటకు అడుగు చొప్పున పెరుగుతూ సాయంత్రం 5 గంటలకు 38.05 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద వరద నీటిమట్టం 43.00 అడుగులకు చేరితే నదిలో– 9 లక్షల 32 వేల 288 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్న సమయంలో భద్రాచలం వద్ద రాత్రి 9 గంటల లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.

48 అడుగులకు చేరితే నదిలో 11 లక్షల 44 వేల 645 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంటుంది. అప్పుడు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. 53 అడుగులు నీటి మట్టం దాటిపోతే 14 లక్షల 26 వేల 684 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంటుంది. దీన్ని అత్యంత ప్రమాదకర స్థాయిగా నిర్ణయించి 3వ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. దీంతో దిగువన ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలలా నుండి పోలవరం ప్రాజెక్టు వద్దకు భారీ స్థాయిలో నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరిలో 5లక్షల 84 వేల 445 క్యూసెక్కుల వరద నీరు ప్రస్తుతం ప్రవహిస్తోంది. గంట గంటకు అడుగు చొప్పున పెరుగుతున్న వరద నీటి మట్టం నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు వద్దకు భారీగా వరద చేరింది. స్పిల్‌వే ఎగువన 29.550 మీటర్ల నీటిమట్టం నమోదయింది. దిగువన 19.980 మీటర్లు నమోదయింది. ప్రాజక్టు స్పిల్ వే నుండి 4లక్షల11వేల 238 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎస్సై, సీఐలను కలిసిన వైసిపి నాయకులు






యర్రగొండపాలెం (అఖండ భూమి)

యర్రగొండపాలెంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ప్రభాకర్ రావు ని మరియు ఎస్సై చౌదయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు .ముందుగా స్వీట్ లను అందచేసి పూల దండలను వేసి శాలువాలలు కప్పి ఘనంగా సత్కరించారు శుభాకాంక్షలు తెలియజేశారు, అంతేకాకుండా యర్రగొండపాలెం పట్టణంలో ట్రాఫిక్ జామ్ అంతరాయం కలగకుండా శాంతి భద్రతలు సమస్యలను పై స్పందించాలి అని ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూసుకోవాలి అని అన్నారు. సీఐ ఎస్ఐలను కలిసిన యర్రగొండపాలెం వైసీపీ మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు.

# క్లోరినేషన్ మరియు మంచినీటి ట్యాంక్ లను క్లీనింగ్ కార్యక్రమం

## దూపాడు గ్రామంలో క్లోరినేషన్ మరియు మంచినీటి ట్యాంక్ క్లీనింగ్ కార్యక్రమం చెప్పట్టారు.

## త్రిపురాంతకం మండలం దుపాడు గ్రామం.



యర్రగొండపాలెం (అఖండ భూమి)

ఈ మధ్య కాలంలో జోరుగా పడుతున్న వర్షాల కారణంగా మురికి కాలువలు నీటి గుంటలు, రోడ్లపై మురికి నీరు వర్షం నీళ్లు, చెత్తాచెదారం మొత్తం కలుషితమై నిల్వ ఉండటం వల్ల ధూపాడు గ్రామంలోనీ ప్రజలకు, చిన్నపిల్లలకు విష జ్వరాలు , అనేక కొత్త జబ్బులు ప్రబలుతున్న కారణంగా మంచినీటి ట్యాంకుల దగ్గర నీరు నిల్వలేకుండా చేసి అంతరం బ్లీచింగ్ చల్లడం జరిగింది. అంతేకాకుండా మురికి కాలువల పూడికను, ఇరువైపులా చెత్తను శుభ్రం చేయించి కాలువలు వాటి వలన దుర్వాసన, ఈగలు దోమలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తున్నారు. ఈ కార్యక్రమన్ని గ్రామ లిసర్పంచ్ ఎనిబెర అనూష దగ్గర ఉండి పర్యావేక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష తో పాటు పంచాయత్ సెక్రటరీ లిశ్రీనివాసరావు లిఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి మరియు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కు జి యస్ టీ అమలు చేయాలి సిపిఐ పార్టీ డిమాండ్

## సిపిఐ పార్టీ కార్యదర్శి "ఇరవాడ దేముడు"

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)



కేంద్ర ప్రభుత్వము నిత్యవసర వస్తువులు పై జీఎస్టీ విధించినట్లుగానే పెట్రోల్ డీజిల్ పై కూడా అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఇరవాడదేవుడు డిమాండ్ చేశారు. మండలంలో అంతాడ పంచాయతీలోభారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముడు మాట్లాడుతూ ప్రజలందరూ నిత్యం వినియోగించే పెట్రోలు డీజీలపై కూడా జీఎస్టీ అమలు చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉల్లి సత్యనారాయణ, గిరిజన సమైక్య మండల ప్రధాన కార్యదర్శి పోటుకూరి ధార మల్లేష్ మాజీ సర్పంచ్ గలివేరు రాజులమ్మ బన్నీని లోవరాజు కూడా ధార మల్లేష్,పోటుకూరి గంతయ్య పోప్పాసి బాలయ్య సాలెబు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు

# వరద,బురద రాజకీయాల, ఛీ! ఛీ! చంద్ర బాబు పాలన మార్క్ ఎక్కడ?



ఒంగోలు యర్రగొండపాలెం (అఖండ భూమి)

పాలకుల తప్పిదమే!ముప్పుకు కారణం,

సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ వరద సహాయక చర్యలపై స్పందిస్తూ, గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రతి శాఖ తమ తప్పులను కప్పిపుచ్చుకునేప్రయత్నాలు చేస్తున్నారే తప్ప వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, కార్పొరేషన్ అధికారులు కలిసి చెరువులలో వెంచర్లకు అనుమతి, కాలువలు అక్రమించుకోవడం, కాలువలమీద షాపులను నిర్వహిం చడం, నడిరోడ్లమీద గుడులు, బారికేడ్లను ఏర్పాటు చేసుకోవడం, ఇవన్నీ ప్రకృతి ప్రళయానికి మానవ మనుగడకు ముప్పు అని తెలిసికూడా అనుమతులు ఇవ్వడం మూర?త్వం అని ఆగ్రహం వ్యక్తంచేశారు,

రాబోయే విపత్తులకు ఎదుర్కునే సాంకేతికత మన దగ్గర వున్నప్పటికీ వాటిని ఉపయోగించడంలోఅధికారులు రాజాకీయ వత్తిడులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు, పట్టణ ప్రణాళిక విభాగం తన విధులను సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారని, భవిష్యత్తులో నగరాలు కుంచించుకు పోయి అతి పెద్ద స్లం ప్రాంతాలుగా, మురికి వాడలుగా రూపాంతరం చెందుతాయని, వెంటనే హైడ్రా లాంటి విభాగంఆంధ్రాలో కూడా ఏర్పాటు చేసి చెరువుల ఆక్రమిత స్థలాలను తిరిగి చెరువులుగా మార్చాలని రాబోయే వైపరీత్యాలకు ఎదుర్కొనే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు తుఫాను సహాయ కార్యక్రమాలు చూస్తుంటె, ప్రజల ఆత్మ గౌరవం గంగలో కలిసిన పర్వాలేదు మా ఫోటోలు, మా ప్రచారంముఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనిఇలాంటి చేష్టలు మానుకోవాలని సూచించారు,

అలాగె తూఫాను సమాచారంలోకొన్ని ఛానల్సు రాజధాని మునిగిపోయిందనిఒకరు,మునగలేదని మరొకరు, సహాయం అందిందని ఒకచోట, సహాయం అందలేదని ఈ విధంగా వార్తలు చూపించడం, సరికాదని, ఇటువంటివారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# వినాయక చవితి ఉత్సవ పందిళ్లకు అనుమతులు తప్పనిసరి.

## ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్.




ఆలమూరు(అఖండ భూమి)

ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో త్వరలో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ ఎం.అశోక్ సూచించారు. ఈ ఏడాది చవితి ఉత్సవాల వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని వివరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు కలగ కూడదని చెప్పారు. వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు %https://ganeshutsav.net% కు గాని ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్ ను అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్ కు వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటిపి వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసులు విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్టు తెలిపారు. పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మందిరం ఆవరణంలో అతికించాలన్నారు.నిమజ్జనం సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే అశ్లీల నృత్యాలుగాని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మెనూ మార్పు చేర్పులపై అవగాహన సదస్సు...





కర్నూల్ కలెక్టరేట్ ( వెల్దుర్తి) (అఖండ భూమి)

కర్నూల్ కలెక్టర్ కార్యాలయం నందు డొక్కా సీతమ్మ మెనూ మార్పు చేర్పులపై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం, శానిటేషన్ విషయంపై ఎంఈఓ లకు హెచ్ఎం లకు జిల్లా కలెక్టర్ పి రంజిత్ కుమార్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెల్దుర్తి ఎంఈఓ 2 రమేష్, వెల్దుర్తి ప్రభుత్వ బాలికల కమిటీ ఎస్ఎంసి చైర్మన్ దాది పోగు పోస్టల్ రాజేష్ జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పాదయాత్రకు స్వాగతం పలికిన కూటమి నాయకులు, శ్రేణులు.

ఆలమూరు (అఖండ భూమి)



కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాకినాడ నుంచి తిరుమల వరకు పాదయాత్రగా బయలుదేరిన తెలుగుదేశం, జనసేన నాయకులు చిరుకూరి శ్రీనివాస్ చౌదరి, ఏలూరి లోకేష్ లు ఇరువురికి ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ కళ్యాణమండపం వద్ద స్థానిక తెలుగుదేశం,జనసేన, భాజపా పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అరాచకాల వల్ల ప్రజాజీవనం అస్తవ్యస్తమైన తరుణంలో, నారా చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్ట్ చేసిన క్రమంలో ఆయన విడుదల కావాలని, సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే పాదయాత్రగా తిరుమలకు వస్తామని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మొక్కుకున్నామని, తాము కోరుకున్నట్లుగానే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడంతో ఇప్పుడు కాకినాడ నుంచి తిరుమల వరకు పాదయాత్రకు బయలుదేరామని తెలుగుదేశం నాయకుడు చిరుకూరి శ్రీనివాస్ చౌదరి, జనసేన నాయకుడు ఏలూరి లోకేష్ లు తెలిపారు. తమ పాదయాత్రకు ఎక్కడికక్కడ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు శ్రేణులు మద్దతు పలకడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.

# దేశవ్యాప్త నిత్యవసర ధరలు తగ్గించాలని ఆందోళన..

## సిపిఐ టి కృష్ణ

వెల్దుర్తి (అఖండ భూమి)




దేశవ్యాప్తంగా నిత్యవసర ధరలు తగ్గించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి టి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ అనుసంధానమైన నాయకులతో సమావేశమై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరిచాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించి, (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కోడుమూరు రాజు మండల కార్యదర్శి టి కృష్ణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు సాంబశివుడు. రాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలిపి కృష్ణ. చిన్న వ్యాపారస్తుల సంఘం. అనిల్. రామాంజనేయులు. మినీ ఆటో యూనియన్ నాయకులు రాము. సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు. పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు. మహిళలు రైతులు పాల్గొన్నారు.

# నారిపిరెడ్డి వారి రజస్వల వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.

ఆలమూరు **(అఖండ భూమి)**



నారిపిరెడ్డి అప్పారావు, విద్యాకమిటీ చైర్మన్ వరలక్ష్మి దంపతుల కుమార్తె వసంత మంగాదేవి రజస్వల ఫంక్షన్ ఆలమూరులోని రంగా సెంటర్ వీధిలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగినది. ఈ వేడుకలో పాల్గొని చిరంజీవి వసంత మంగాదేవి ని ఆశీర్వదించిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. అమ్మాయి బాగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నతమైన పొజిషన్ కి ఎదగాలని దీవించిన డాక్టర్ చల్లా. ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి సాయిబాబు, ఎలుగుబంటి శ్రీను, ఎలుగుబంటి చంటి, పంచాయతీ బోర్డు సభ్యులు ఎలుగుబంటి బూరయ్య, ఎలుగుబంటి వెంకన్న, పూల శివ, నార్గాని సెంథిల్ కుమార్, చల్లా వెంకటేశ్వర్రావు, సిరిగినీడి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎస్సై ని కలిసిన టిడిపి నాయకులు.



తుగ్గలి **(అఖండ భూమి)**

తుగ్గలి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కృష్ణమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిశారు. .ముందు గా స్వీట్ లను అందచేసి పూల దండలను వేసి శాలువాలలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు, తుగ్గలి మండల టిడిపి అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ కొత్తగా వచ్చినటువంటి ఎస్సై కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాధ్యమం పరీక్షలలో విద్యార్థి మూడో స్థానం....

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**



ఉప్పురాపల్లి గ్రామ జడ్పీ స్కూల్ విద్యార్థి ఆగస్టు 24వ తేదీన డైట్ ఆధ్వర్యంలో అంతర్జాల మాధ్యమం ద్వారా 9వ తరగతి విద్యార్థులకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయిలో జరిగిన పద్యాల పోటీలలో జడ్పీహెచ్ స్కూల్ ఉప్పురాపల్లి, ఎస్. రాయవరం మండలం కి మూడవ బహుమతి గెలుచుకున్న బి శ్రీరామ్, 9వ తరగతి కి వచ్చింది.
పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు విద్యార్థికి అభినందనలు తెలియజేసిన పి ఆర్ టి యు ఎస్ రాయవరం వారు

# హెచ్ ఐ వి పై అవగాహన

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**



లింగరాజుపాలెం గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మీకు తెలుసా తేది : మంగళవారం న లింక్ వర్కర్ వై.అప్పలనరస ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు,ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటునాకో నేత్రత్వం లోమీకు తెలుసా"
జిల్లాస్థాయిఇంటెన్సిఫైడ్ ఐ ఇసిక్యాంపెయిన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది.జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా .జనాభా లో హెచ్.ఐ.వి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన
కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా ,హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద యస్.రాయవరం మండలం లో పసవపాడు గ్రామంలో ( లింగరాజుపాలెం) లో యం.జె.పి.ఎ.బి.సి.డబల్.ఆర్ రెసిడెన్సి స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. లక్ష్మి ఇంచార్జ్ స్కూల్ స్టాఫ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ .ఎస్. గోవిందరావు, లింక్ వర్కర్ షేక్ . నసీమా, ఎస్. భవాని మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పుల్లలచెరువు **(అఖండ భూమి)**

మండలంలోని మర్రివేముల గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జనసేన మండల కన్వీనర్ కొటారి అచ్చయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కార్యక్రమంలో సిద్దినపాలెం రామయ్య, సింగపల్లి నరసింహారావు పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరాంజనేయులు, సిద్ధి లచ్చయ్య గాజుల కొండలు, శెట్టి అంజి, తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు, కర్రావుల నాగేశ్వరరావు , వెంకట నరసయ్య ,ఒంటేరు కొండలు, ఒంటేరు రెండో వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పుల్లలచెరువు మండలంలోని మర్రివేముల గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జనసేన మండల కన్వీనర్ కొటారి అచ్చయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కార్యక్రమంలో సిద్దినపాలెం రామయ్య, సింగపల్లి నరసింహారావు పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు వీరాంజనేయులు, సిద్ధి లచ్చయ్య గాజుల కొండలు, శెట్టి అంజి, తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు, కర్రావుల నాగేశ్వరరావు , వెంకట నరసయ్య ,ఒంటేరు కొండలు, ఒంటేరు రెండో వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాధారణ పరిస్థితులు వచ్చే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది :

హోంమంత్రి వంగలపూడి అనిత

ఆకలి, దప్పులు లేకుండా అందరినీ ఆదుకుంటాం

చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం నివారించగలిగాం

భవానీపురం వరద ప్రాంతంలో ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ హోంమంత్రి ఆహారం పంపిణీ

అమరావతి, **(అఖండ భూమి)**







వర్షాభావ స్థితిగతుల నుంచి సాధారణ పరిస్థితులకు చేరే వరకూ ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆకలిదప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నుంచే భవనీపురం లలితానగర్ ప్రాంతంలో ముంపు ప్రాంతంలోని ప్రజలకు ఆహార పొట్లాలు, నీరు పంపిణీ చేశారు. మోకాళ్లలోతు పైన ఇంకా నీరు నిలిచి ఉండడంతో ట్రాక్టర్ పైన ప్రయాణం చేస్తే ఆ కాలనీ వాసులకు ఆహారం పంచారు. చిన్నారులు, మహిళలు, ప్రత్యేక ఇబ్బందికర పరిస్థితులున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ముందుచూపు, అనుభవంతో ప్రాణ నష్టం లేకుండా బయటపడగలిగామన్నారు. నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించడంపైన ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఆమెతో పాటు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే కౌలు రైతులకు రుణాలు మంజూరు.

## నర్సిపూడి సిజిజి బ్యాంక్ మేనేజర్.

ఆలమూరు **(అఖండ భూమి)**



ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు(సిజిజి బ్యాంకు) వారు కౌలు రైతులకు పాత పద్ధతిలో రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. వివరాల్లోకెళితే గత సంవత్సరంలో కౌలు రైతులు లోన్ తీసుకోవడంలో బ్యాంకులో గందరగోళ పరిస్థితులు జరిగాయని, దీనికి గ్రామ రెవెన్యూ స్థాయిలో పొరపాట్లు జరిగినట్లు, అవి సరైనట్లు విషయం విదితమే. దీనికి కారణం సొంత భూమి ఉన్న రైతు చేను పట్టాదారు పాస్ బుక్ పెట్టి వేరొక బ్యాంకులో తనఖా పెట్టి లోను తీసుకున్నట్లయితే అదే భూమి కౌలుకు తీసుకున్నా రైతు కౌలు కార్డు(సిసిఆర్సీ) చేయించుకుని పదిమంది సభ్యులతో రైతుమిత్ర గ్రూపు పెట్టుకుని రుణాలు తీసుకునేవారు. కానీ కొంతమంది సొంత భూమి ఉండి రైతులు రుణాలు తీసుకోకపోవడం వల్ల సొంత భూమి కలిగిన రైతుకు తెలియకుండా అతని చేను మీద కౌలు కార్డు పుట్టించుకుని లోన్ తీసుకోవడం గతంలో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ సమస్యను గుర్తించిన బ్యాంకు వారు సొంత భూమి కలిగిన రైతు వేరొక బ్యాంకులో లోన్ తీసుకున్నట్లయితే కౌలు కార్డ్ పై లోన్స్ ఇవ్వబోమని కౌలు రైతులకు చెప్పడంతో కౌలు రైతులకు దిక్కు తోచని పరిస్థితి. నర్సిపూడి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో దాదాపుగా రైతుమిత్ర గ్రూపులు 130 నుండి 160 వరకు ఉన్నాయని అంచనా. గత సంవత్సరం కౌలు కార్డు పై రుణం పొందిన ఒక్కో కౌలు రైతు కనీసం 40 వేల నుండి 60 వేల రూపాయల వరకు బ్యాంకు రుణం తీసుకున్నట్టు సమాచారం. తీసుకున్న రుణం ఒక సంవత్సరం కాల వ్యవధిలో తిరిగి చెల్లించాల్సి వస్తుంది. ఈ సమస్య కారణంగా కౌలు రైతులు తీసుకున్న రుణాన్ని ఎలా కట్టాలో సతమతమవుతున్నారు. లోన్ కడితే బ్యాంకు వారు మళ్ళీ లోన్ ఇస్తారో ఇవ్వరో అని అపోహలో ఉన్నారు. ఈ సమస్యపై నర్సిపూడి గ్రామ జనసేన పార్టీ నాయకులు ఉండమట్ల బాలాజీ, ఉండమట్ల దుర్గయ్య, మద్దూరి పవన్, ఉండమట్ల దుర్గ ప్రసాద్ రైతులు, గ్రూప్ సభ్యులు బ్యాంకునకు వెళ్ళి ఈ సమస్యపై బ్యాంకు మేనేజర్ వారితో చర్చించి పాత పద్ధతిలో కౌలు రైతులకు లోన్స్ ఇవ్వాలని వ్రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై బ్రాంచ్ మేనేజర్ వారు మరియు బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజమండ్రి వారు సానుకూలంగా స్పందించి పాత పద్ధతిలో లోన్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులందరూ కౌలు కార్డ్స్ తెచ్చుకుని లోన్స్ తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ సమస్య పరిష్కరించిన బ్యాంకు వారికి, జనసేన పార్టీ నాయకులకు రైతులు, రైతుమిత్ర గ్రూప్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల లో భాగంగా

### ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పేషెంట్ లకు పళ్ళు బ్రెడ్ పంపిణి

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**







మండలంలో పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యువ నాయకులు జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ రాయవరం మండలం ప్రైమరీ హెల్త్ సెంటర్ కు వెళ్లి అక్కడ ఉన్న పేషెంట్ లకు పళ్ళు బ్రెడ్ ఇవ్వడం జరిగింది,,అక్కడ పని చేస్తున్న పారిశుధ్య కార్మికురాలుకు"లక్ష్మమ్మ"కు సన్మానం చేసి "నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది మరియు హాస్పిటల్ సిబ్బంది మరియు ఎస్ రాయవరం మండల నాయుకుల జనసైనికులు తో కేక్ కటింగ్ కార్యక్రమం చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో ఎస్ రాయవరం మండల నాయుకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొనడం జరిగింది

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించండి



వేపాడ, **(అఖండ భూమి)**

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని అరిగిపాలెం సర్పంచ్ దుల్ల లక్ష్మి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె గ్రామంలో ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్న మంచినీరు ట్యాంకును ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రవి ఆధ్వర్యంలో స్థానిక పారిశుధ్య కార్మికులతో మంగళవారం శుభ్రం చేయించి క్లోరినేషన్ చేపట్టారు. ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయడమే తమ లక్ష్యమని ఆమె అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఆమె కోరారు. తమ గ్రామంలో త్రాగునీరు సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంక్ ను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసి క్లోరినేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. తమ గ్రామంలో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## గొలుగొండ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామారావుకు అభినందనలు తెలియజేసిన దళిత నాయకులు





గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**

అనకాపల్లి జిల్లా గొలుగొండ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామారావు ను మర్యాద పూర్వకంగా కలిసి పూలు గుచ్ఛాం ఇచ్చి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసిన గొలుగొండ గ్రామపంచాయతీ పేట మాలపల్లి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యదర్శి కొల్లా బత్తిన శివ తమ్మిల అప్పారావు చిట్ల దేవుడు కూలి గడ్డియ్య పాల్గొన్నారు

# అందుకే వరద ప్రాంతాల్లో పర్యటించలేదు..

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు.

కొందరు కావాలని చేస్తున్న ప్రచారం తప్పు..

తాను భౌతికంగా వరద ప్రాంతాల్లో పర్యటించకపోయినా..

సహాయక కార్యక్రమాలను మానిటరింగ్ చేశా

అమరావతి, **(అఖండ భూమి)**

వరద బాధితులను కనీసం పరామర్శించలేదని వస్తున్న ఆరోపణలు, విమర్శలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆ ఆరోపణలకు వివరణ ఇచ్చారు. కొందరు కావాలని చేస్తున్న ప్రచారం తప్పు.. ఇందులో అర్థం లేదన్నారు. తాను భౌతికంగా వరద ప్రాంతాల్లో పర్యటించకపోయినా.. అన్ని సహాయక కార్యక్రమాలను మానిటరింగ్ చేశానని చెప్పారు. ఆయా శాఖల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశానన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు.

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ఆలమూరు **(అఖండ భూమి)**
గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందినట్లని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం బడుగువానిలంకలో మండల ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన రెండు సిసి రోడ్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఎన్నికల ముందు తాను ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని రోడ్లు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మిస్తున్నామని, అలాగే గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో విద్యుత్ లోవోల్టేజ్ వస్తున్న కారణంగా స్థానిక నాయకులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్లడంతో యుద్ధ ప్రాతిపదికపై విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి దానిని ప్రారంభించారు. ఎమ్మెల్యే బండారు ఇచ్చిన మాట ప్రకారం కేవలం మూడు నెలల్లోనే రోడ్డు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేరుగా తనను కలవచ్చని సమస్యను చెప్పవచ్చునని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, మండల టిడిపి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, జెడ్పిటిసి తోరాటి సీత మహాలక్ష్మి, ఎంపీటీసీ పడాల నాగలక్ష్మి అమ్మిరాజు, ఎన్డీయే కూటమి నాయకులు సలాది నాగేశ్వరరావు, పాలూరి గోవిందు, దూలం రాంబాబు, యెరుబండి ధర్మరాజు, మందపల్లి సోమశేఖర్, సూరపురెడ్డి సత్య, ఈదల నల్లబాబు,





కొత్తపల్లి కృష్ణ, అడ్డాల సత్యనారాయణ రాజు పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సత్యదేవుని ప్రసాదానికి దేశ ఖ్యాతి లభించడం అభినందనీయం...

## ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా...

శంఖవరం**(అఖండ భూమి)**
సత్యదేవుని ప్రసాదానికి దేశ ఖ్యాతి లభించడం అభినందనీయమని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుకుల సత్యప్రభ అన్నారు,





ప్రముఖ పుణ్యక్షేత్రంగా పిలవబడిన దేవస్థానం అయిన అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం నకు భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ
(ఎఫ్ ఎస్ ఏ ఐ) వారి గుర్తింపు

సందర్భంగా దేవస్థానంవారు వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ,
శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రసాదంనకు స్వచ్చత, నాణ్యత, తియ్యదనంలలో దేశఖ్యాతి లభించడం నిజంగా అభినందనీయం అన్నారు. ఇంతటి ప్రముఖ ఆలయం మన నియోజకవర్గం లో ఉండటం మనందరి అదృష్టం అన్నారు. అన్నవరం ప్రసాదం నిజంగా మానవమాత్రులకు లభించిన అమృతం అని ఆమె వర్ణించారు.
ఈ సందర్భంగా ఆమెను ఆలయ సిబ్బందిని, పాలక వర్గంను అభినందించారు,ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్య లో ఎన్డీఏ శ్రేణులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు..

# వినాయక విగ్రహాల ఏర్పాటు కు అనుమతులు తప్పనిసరి- ఎస్ ఐ.చౌడయ్య



యర్రగొండపాలెం :**(అఖండ భూమి)**
యర్రగొండపాలెం పట్టణంలో రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారులలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే మరియు నిమజ్జనంకు పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య ప్రజలకు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్ ఓ సి) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం ం ా ొ ం ది ం చి న దం ని యర్రగొండపాలెం మండలంలో ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్న సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం 7995095800 నెంబర్ కు వాట్సప్ లో “హాయ్” అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు పంపుతారని ఎస్సై చౌడయ్య తెలిపారు.

# సార్డ్స్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం.

ఎర్రగొండపాలెం: **(అఖండ భూమి)**
మండలంలోని అమని గుడిపాడు హైస్కూల్ నందు సార్డ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సార్డ్స్ సంస్థ పీఎం మహాలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు తక్కువగా ఉన్న వారు ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకోకూడదని అలా చేసుకోవడం వల్ల జీవితంలో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా ప్రసవ సమయంలో ప్రాణానికి కూడా ఉండవచ్చు అని అలాగే గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్ గురించి కూడా తెలియజేశారు. ఈ విషయాల గురించి ప్రతి ఒక్క విద్యార్థిని ముఖ్యంగా ఆడపిల్లలు గుర్తుంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సార్డ్స్ సంస్థ పీఎం శశి మోహన్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా ముఖ్యంగా ఆడపిల్లలు ఇంట్లో వివాహం చేయాలని తెలిసిన వెంటనే ముందుగా మేము చదువుకోవాలి అనే నినాదాన్ని గట్టిగా ఇంట్లో వాళ్లకు చెప్పాలని తెలియజేశారు.అలాగే సమస్యలు ఎన్ని ఉన్నా కూడా చదువుకోవడం వల్ల జీవితంలో మంచి భవిష్యత్తును కలిగి ఉండాలని తెలియజేశారు.ఇలా మీరందరూ కూడా బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాలలో ప్రతి ఒక్క మహిళలు ఎదగాలని ఈ సమావేశం వేదికగా తెలియజేశారు. అలాగే ఫీల్డ్ కో ఆర్డినేటర్ కూడా మాట్లాడుతూ ప్రతి ఒక్క పిల్లవానికి నైతికత విలువలతో పాటు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి ప్రతి ఒక్కరు సమస్య కచ్చితంగా తెలియజేయాలని



కుటుంబంలో ఎన్నో సమస్యలు ఎదురవుతూ ఉంటాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సుధాకర్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇంచార్జి గోపి,టీచర్స్ మరియు ఆశ వర్కర్లు అలాగే సార్డ్స్ సంస్థ సిబ్బంది పీఎం మహాలక్ష్మి మెల్కమ్ ఆఫీసర్ శశి ఫీల్డ్ కోఆర్డినేటర్ సుధాకర్ మరియు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల నివాసాల కారణంగా రోడ్డు ప్రమాదాలు అధికారులు పట్టించుకోవాలని..

## (అఖండ భూమి వార్తకు స్పందన)



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**
అక్రమ నిర్మాణాల నివాసాల కారణంగా రోడ్డు ప్రమాదాలు అధికారులు పట్టించుకోవాలని.. ఇదివరకు అఖండ భూమి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన కనిపిస్తుండటం పట్ల ఇక్కడి స్థానిక ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం దొరకని ఇక్కడి రోడ్డు సమస్యలకు అధికారులు చర్యలు తీసుకుంటామన్నట్లుగా ఇక్కడ ప్రజలకు తెలియడంతో ఇకనైనా ఇక్కడ కనిపించే ఇరుకు రోడ్డు సమస్యలు తీరి వాహన దారులతోపాటు ప్రజలందరూ ప్రయాణాలు చేసేందుకు సౌలభ్యం ఉండే విధంగా ఇక్కడి రోడ్డు మార్గం పై ప్రయాణాలు అవకాశం కలుగుతుందని వీరంతా ఆనందం వ్యక్తం చేసేవారుగా కనిపిస్తు తెలియపరచడం జరిగింది. సురక్షితమైన ప్రయాణాలు చేసేందుకు ఇకనైనా వెసులుబాటు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఇక్కడ సమస్యకు పరిష్కార మార్గంగా అఖండభూమి దినపత్రికలో వార్త ప్రచురితం కావడంవల్లనే కాబట్టి కావున అఖండ భూమి దినపత్రిక యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం అన్నట్లుగా తెలియపరచడం జరిగింది.

# డయేరియా రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా...

శంఖవరం **(అఖండ భూమి)**
మండల కేంద్రమైన రౌతులపూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా సందర్శించారు.. ఆసుపత్రి లో వివిధ వార్డ్ ల లో వైద్యం పొందుతున్న రోగులను ఆమె పరామర్శించారు...అధికశాతం మంది రోగులు అతిసారా (డయేరియా ), వైరల్ ఫివర్ వంటి లక్షణాల తో బాధ పడుతున్నారు అని అక్కడ వైద్య బృందం ఎమ్మెల్యే గారికి తెలిపారు. బెడ్స్ పై ఇద్దరు, ముగ్గురు రోగులు ఉన్న పరిస్థితి ని గమనించిన ఎమ్మెల్యే వైద్య బృందం ను దానిపై





వివరణ అడిగారు. ఆసుపత్రి లో అదనపు భవనం నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లు వారి బిల్లులు ప్రభుత్వం చెల్లించ లేదు అంటూ నూతన భవనం నకు తాళాలు వేసిన సంగతి ని వైద్య బృందం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొని వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రి పరిస్థితి, జరిగిన ఘటనను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తాను అన్నారు. అందరూ బాధ్యత గా పనిచేయాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా వైద్య బృందంన్ని కోరారు.. కార్యక్రమం లో పెద్ద సంఖ్య లో ఎన్డీఏ శ్రేణులు గ్రామ పెద్దలు, వైద్య బృందం పాల్గొన్నారు..

# కంది పంటలో ఎండు తెగులు నివారణ.......



కంది పంట లో వర్షాకాలం చివరిలో ఎండు తెగులు వచ్చే ప్రమాదం ఉంది కావున రైతులు గమనించి తగిన నివారణ చర్యలు చేపట్టాలి. ఎండు తెగులు వచ్చిన కంది పంటలో మొక్కలు ఎండి పోవును మరియు వేరు గమనిస్తే నల్లగా మాడిపోయి ఉంటాయి, ఎండు తెగులు వచ్చిన కంది పంటకు వెంటనే లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ అనే మందును ఎండి పోయిన కంది మొక్క కు మరియు ఆ చుట్టూ ఉన్న కంది మొక్కల కు %ంజూతీఖఎవతీ అశీఓఓశ్రీవ% తీసేసి వేరు భూమి తడిపి పిచికారి చేసుకోవాలి.
ప్రతి యేడాది కంది పంట వేయడం వలన ఈ ఎండు తెగులు వస్తుంది కనుక ఎండు తెగులు వచ్చిన పొలం ను జొన్న లేదా సజ్జా లేదా ఆమోదం లేదా పొగకు పంట తో మరుసటి యేడాది పంట మార్పిడి చేయాలి.

# ఉపాధ్యాయులే విద్యార్థులు గా క్రీడోత్సవాలు.



యర్రగొండపాలెం : (అఖండ భూమి)
సెప్టెంబర్ 5(ఉపాధ్యాయ దినోత్సవం)డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించినట్లు యం ఇ ఓ పి.ఆంజనేయులు తెలిపారు.మొదటిరోజు క్రీడాకార్యక్రమాలలో పురుషుల విభాగంలో, కబడి , క్రికెట్ , షటిల్ , షాట్ పుట్ , జావలిన్ త్రో , పరుగు పందెం , లాంగ్ జంప్ మొదలైన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత తెలిపే ఉపాధ్యాయులే నేడు విద్యార్థులు గా మారి ఆటలలో పాల్గొనటం అభినందనీయమన్నారు.క్రీడలు దేహదారుఢ్యానికే గాక మానసికోల్లాసానికి దోహదపడుతాయనీ , ప్రతీ ఒక్కరూ క్రీడలకు కొంత సమయం కేటాయించుకోవాలనీ ఆరోగ్య భారత్ కు దోహద పడాలనీ పిలుపునిచ్చారు.క్రీడలను ప్రారంభించిన యం ఇ ఓ మల్లూనాయక్ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణం , నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయనీ అందరూ ఆటలు ఆడటం తప్పక అలవాటు చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.రేపు రెండవరోజు మహిళా ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు యంఇఓ లు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గొల్లపల్లి.

యానం(అఖండ భూమి)





యానాం బెజవాడ గార్డెన్స్ లో ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి కి నోచుకోకుండా ఉన్న రోడ్లు-డ్రైనేజీలను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఎమ్మెల్యే నిధులు నుండి సుమారు అరవై రెండు లక్షల రూపాయలు నిధులుతో రోడ్లు-డ్రెయిన్లు-కల్వర్ట నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అదేవిధంగా కల్వర్ట పనులు కూడా వేగవంతంచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజావనుల శాఖ ఏ.ఈ, మున్సిపల్అధికారులు,కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో వరద సహాయక చర్యలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ .



కామారెడ్డి జిల్లా ప్రతినిధి(అఖండ భూమి)



కామారెడ్డి పట్టణంలోని వరద ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల ఇండ్లను, పంట పొలాలను ప్రత్యక్షంగాహ చూసి వారి ఆవేదన అర్థం చేసుకున్న ప్రజా ప్రతినిధిగా తక్షణమే ప్రభుత్వం నుంచి నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తదనంతరం ప్రభుత్వం తరుపున అన్నిరకాలుగా వారిని ఆదుకుంటాం అని ప్రజలందరికీ మనోధైర్యం కల్పించడం జరిగింది.

# ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా పనులు వేగవంతం చేయాలి అధికారులకు ఎమ్మెల్యే గొల్లపల్లి ఆదేశాలు జారీ.

యానం(అఖండ భూమి)





కనకాలపేట రహదారి ఫ్లడ్-బ్యాంక్ రోడ్డు అస్తవ్యస్థంగా ఉండటంతో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ రెండు నెలల క్రితం మరమత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మరియు కొన్ని రోజులు క్రితం ఒకరుకి ప్రమాదం జరిగి కాళ్ళు కూడా ఇరిగిపోవడం జరిగిందని సమస్యనని ఎమ్మెల్యే గొల్లపల్లి దృష్టికి తీసుకురాగా మంగళవారం ఎమ్మెల్యే మరమత్తులు జరిగే ప్రదేశానికి వెళ్లి ప్రజా పనులుశాఖ ఏ.ఈ మరియు ఇతర అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది
రోజులు గడుస్తున్నా ఎందుకు పనులు ప్రారంభిచలేదని అధికారులను నిలదీసి అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పని పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అధికారులు మంగళవారం పనులు మొదలుపెట్టి గోతులు పడ్డ గుంతలను పూరించడం జరిగింది. చెప్పిన వెంటనే సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కి కనకాలపేట గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గొల్లపల్లి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోమలి గ్రామ అబివృద్ధికి కలసి కృషి చేయండి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



పిట్టలవాని పాలెం (అఖండ భూమి)
పిట్టల వాని పాలెం మండలంలోని కోమలి గ్రామంలో సుమారు 8 ఎకరాల త్రాగునీటి చెరువు ఉంది.అది పూర్తిగా పూడిక తీయకపోవటం తో చెరువు మొత్తం తూటి కాడ గుర్రెపు డెక్క తో నిండిపోయింది. ఈ చెరువు నింపడానికి గతంలో ఎన్ని లక్షలు వెచ్చించిన నిండని పరిస్థితి నెలకొంది. కానీ ఇప్పుడు కురిసిన వర్షాలకు చెరువు నిండి నిండు కండల మారింది. ప్రస్తుతం నీటిని జాగ్రత్తగా వాడి రాబోవు రోజుల్లో మరమ్మత్తులు చేస్తే నీటి కష్టాలు నుండి విముక్తి లభిస్తుంది అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలుగుదేశం పార్టీ నాయకులు కలకోటి కిషోర్ రెడ్డి గ్రామ ప్రజలకు తెలిపారు
గ్రామంలో అందరూ ఒక మాట మీద నిలబడి కోమలి గ్రామ అబివృద్ధికి బాటలు వేసుకోవాలి అని తెలియజేశారు

# బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు కు అభినందనలు తెలిపిన అంబేద్కర్ ఇండియన్ మిషన్ (ఏ ఐ యమ్) మండల నాయకులు

గొలుగొండ అనకాపల్లి జిల్లా (అఖండ భూమి)



అనకాపల్లి జిల్లా గొలుగొండ సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ అంబేద్కర్ బాలురు గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్ గా ఎం. కోటేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు గతంలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన రుత్తల రామకృష్ణ పదవి కాలం పూర్తి కావడంతో ఉద్యోగ విరమణ (రిటైర్మెంట్) అయ్యారు దీంతో తెలుగు పండిట్ అయిన ఎం కోటేశ్వరరావు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా గొలుగొండ అంబేద్కర్ ఇండియన్ మిషన్ (ఏ ఐ యిమ్) మండల నాయకులు అభినందనలు శుభాకాంక్షలు తో పాటు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర పొల్యూట్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు అంబేద్కర్ ఇండియన్ మిషన్ మండల అధ్యక్షులు చిట్ల అప్పారావు కార్యదర్శి బోడారపు అప్పారావు ఉపాధ్యక్షులు కుపరాల కన్వీనర్ జువ్వల వరహాలు బాబు డివిజన్ మీడియా కన్వీనర్ ఎన్ చిరంజీవి తాళబత్తిన మాణిక్యం ఉపాధ్యాయులు కెవి రమణ వెంకట్రావు స్కూల్ మేనేజ్మెంట్ షాక్ కమిటీ చైర్మన్ చిట్ల చలపతిరావు నర్సీపట్నం ఏపీ గర్ల్స్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మెలిపాక శివ బుంగా రామకృష్ణ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విజయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు



సూర్యాపేట(అఖండ భూమి)
స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని విజయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు మరింగంటి వరదా చార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు మాట్లాడుతూ ఉదయం స్వామివారికి ఆరాధన పంచామృత అభిషేకం విశేషాలంకరణ నాగవెల్లి దళ సహిత అష్టోత్తర శతనామావళి ఆరగింపు నిర్వహించి తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశామన్నారు.అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ విజయాంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తులు కోరుకున్న కోరికలు సత్వరమే తీరేందుకు 11 రోజులపాటు దీక్షగా కంకణ ధరించి 11 ప్రదక్షిణలు చొప్పున ఇక్కడ ఆచరించినట్లయితే వారి కోరికలు సత్వరమే తీరుతాయని ఇక్కడ ప్రసిద్ధి.సకల విజయాలు చేకూరుటకు స్వామివారిని దర్శించి తరించగలరని తెలియజేశారు.ఆలయంలో ప్రతి శనివారం సాయంత్రం భక్తులచే సామూహిక హనుమాన్ ఛాలీసా పారాయణం మరియు భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ పూజారి రఘువరన్ ఆచార్యులు ఆలయ కమిటీ అధ్యక్షుడు మండల్ రెడ్డి వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి నాగవెళ్ళి దశరథ కోశాధికారి యలమద్ది అశోక్ కుమార్ సభ్యులు ఆవుల వెంకన్న మనెమ్మ హనుమంతరావు గుండపనేని కిరణ్ కుమార్ లింగారెడ్డి అజిత నాగవెళ్ళి కుమారస్వామి శ్రీనివాస్ నాయుడు వీరస్వామి వెన్న శ్రీనివాస్ రెడ్డి కవిత తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ షుగర్ వ్యాధి జాగ్రత్తలు.

## దయచేసి చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (అఖండ భూమి)
రాష్ట్రంలో అత్యంత వేగవంతంగా డయాలసిస్ షుగర్ వ్యాధితో విజృంభించడంతో ఇలా చేస్తారు.డయాలిసిస్ చేసే సమయంలో శరీరంలోని రక్తాన్ని కిందున్న ఎర్ర ట్యూబ్ ద్వారా బయటకు తీసి, డయాలిసిస్ యంత్రంలో శుభ్రపరిచి, నీలి రంగు ట్యూబ్ ద్వారా తిరిగి శరీరంలోకి పంపిస్తారు. శరీరంలోని రక్తమంతా శుభ్రపరచడానికి సుమారుగా 4 గంటలు పడుతుంది. ఈ నాలుగు గంటలు శరీరాన్ని కదల్చకుండా ఉంచాలి...

ఈ ప్రక్రియ వారానికి మూడు సార్లు, నెలకు 12 సార్లు నిర్వహించాలి. ప్రతిసారీ 4 గంటలు, అంటే నెలకు 48 గంటలు, వెచ్చించాలి...

డయాలిసిస్ అవసరం లేని వారిలో, ఈ ప్రక్రియను, ఎలాంటి ప్రయాస అసౌకర్యం లేకుండా, కిడ్నీలు రోజుకు 36 సార్లు వాటంతటవే చేస్తాయ్...

ఇది చదివిన తరువాత మిత్రులు.. అతిగా మద్యం సేవించక పోవడం, ధూమపానం చేయకపోవడం, బయట హెూటళ్లలలో, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో లభించే తినుబండారాలకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండడం, అధిక చక్కెర, మైదాతో తయారయ్యే పదార్థాలను చాలా చాలా మితంగా తీసుకోవడం, అన్నిటికంటే ముఖ్యంగా శారీరక శ్రమ చేయడం వంటి ఉత్తమ జీవన శైలి అలవాట్లను అలవరచుకొంటే మంచిది. ఎందుకంటే ఇవి మన కాలేయం%డ% కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి అందుబాటులో ఉన్న అత్యంత చౌకైన మార్గాలు.

# వినాయక చవితి రాట ప్రతిష్ట కార్యక్రమం...



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం (అఖండ భూమి)
నర్సీపట్నం నందు ప్రతి సంవత్సరం ఎస్సీ రెల్లి జాలరి వీధుల్లో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం అనేది అనవైతిగా వస్తోంది. అలాగే ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి కాలనీవాసులు, యువకులు కార్యక్రమం ఉత్సవాలను జరిపించేందుకై ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వినాయక చవితి పండుగ ఉత్సవం రాటను ఇక్కడి జాలరి వీధిలో ప్రతిష్ట కార్యక్రమంని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు పాల్గొన్నారు.

# రామేశ్వర్ పల్లి లో నీటి మునిగిన డబుల్ బెడ్రూంలు.





కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో వర్షాలకు నీట మునిగిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

వారిని పరామర్శించి ఆర్థిక సాయం చేసి వారికి భరోసా ఇచ్చి నారు

షబ్బీర్ అలీ కామెంట్స్

గత కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి కక్కుర్తి పడి చెరువుల్లో ఎఫ్ టి ఎల్ భూముల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి వారి ప్రాణాలతో చెలగాట మాడారు

వేలకోట్లతో ఫామ్ హౌస్ లు కట్టుకొని ప్రజలను మాత్రం నీటిలో ఉండేలా ఇండ్లు కట్టించారు

నాణ్యత లేని ఇండ్లు కట్టి కాంట్రాక్టర్లు జేబులు నింపుకున్నారు

గత సంవత్సరం సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందే రామేశ్వరపల్లిలో కట్టిన డబుల్ బెడ్రూం లు ప్రమాదకరంగా ఉన్నాయని మీడియా సాక్షిగా చెప్పాను

ఈరోజు వారి ప్రాణాల పైకి వచ్చింది

డబుల్ బెడ్ రూమ్లో ఉన్నవారికి

ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పునరావాసం కల్పించాం త్వరలో వారికి అధికారులతో మాట్లాడి వేరే స్థలాల్లో వారికి ఇల్లు కేటాయిస్తాం

ఇల్లు నీట మునిగిన వారికి తన సొంత గా ఆర్థిక సహాయం మరియు పండ్లు అందించారు వారికి బట్టలు మరియు అన్నం అందిస్తామన్నారు

ప్రకృతి విపత్తు జరిగిన సమయంలో పార్టీలకతీతంగా ప్రజల్లో ఉండాలి కానీ ఒకరేమో ఫామ్ హౌస్ లో ఉండి ఇంకొకరు విదేశాల్లో ఉండి విమర్శలు చేస్తున్నారు

మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రెండు రోజుల నుండి ప్రజల్లో తిరుగుతూ వారి కష్టాలను తెలుసుకుంటూ వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు

ప్రతి నాయకుడు తమ తమ నియోజకవర్గాల్లో తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో తిరుగుతూ వారికి ఆదుకుని వారికి అండగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు.

## మట్టి గణపతులు ముద్దు ప్లాస్టరాఫ్ ప్యారిస్ గణపతులు వద్దు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

పండుగ పరమార్థం మరవద్దు,మట్టి గణపతులు ముద్దు అని ప్రముఖ కవి,లెక్చరర్ ఉమాశేషారావు అన్నారు. ప్రతి పండుగకు ఒక పరమార్థం ఉంటుందని, సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రకృతి మనగడకు సామాజిక బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి పండుగ ఉత్సాహం వెనుక ఒక లక్ష్యం దాగిఉందని నేల, నీరు, చెట్టు, పుట్ట, తదితర ప్రకృతి శక్తులను సంప్రదాయం మనది అయితే మట్టి గణపతి బదులుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను ప్రతి సంవత్సరం ఎత్తు పెంచుతూ తయారు చేస్తూ శబ్ద కాలుష్యం జల కాలుష్యం పకృతి కాలుష్యానికి మనం ప్రయత్నిస్తున్నాం అయితే పర్యావరణ రహిత గణపతులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ పై ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైన చర్చ జరుగుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన అందమైన సమాజాన్ని ఇవ్వవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని, పండుగల పరమార్థం కూడా అదే మనుషులను మూగజీవాలను ఇబ్బందులకు గురి చేయమని ఏ దేవుడు చెప్పలేదన్నారు. చేతనైతే ఇతరులకు సాయం చేయాల్సింది పోయి తెలిసి తెలిసి ఇతరులను ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నాయన్నారు. దీన్ని మరో జాతీయ ఉద్యమంలో గుర్తు పెట్టవలసిన అవసరం ఉంది ఇలాంటి మంచి పనులకు కొంత ఇబ్బంది ప్రారంభంలో కావచ్చు తర్వాత క్రమంలో ఇది మంచి పరిణామంగా మార్పు చెందుతుంది. వీటిపై పెట్టే ఖర్చు అన్నదానం సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్రా నైవేద్యాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తే చాలా మంచిది

## వినాయక చవితి విగ్రహ ఏర్పాటు కోసం పోలీస్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలి

### - బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్

**- గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి...**




బూర్గంపహాడ్**(అఖండ భూమి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని బూర్గంపహాడ్ ఎస్ఐ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ...గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమగ్నం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ %https://policeportal.tspolice.gov.in/index.htm% ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారు అని అన్నారు. అలాగే గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలి మరియు డీజేలు అలాగే విద్యుత్ వారి పర్మిషన్ తీసుకోవాలి మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా యువత కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకొని మండలంలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## నేడు కలెక్టరేట్ ముందు జరిగే నిరసన దీక్షలు వాయిదా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

నేడు,జిల్లా కలెక్టరేట్ ముందు జరిపే నిరసన దీక్ష కార్యక్రమాలు వాయిదా వేస్తున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంకణాల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్షలు వాయిదా వేయ బడ్డాయని తదుపరి కార్యక్రమ తేదీలను త్వరలో ప్రకటించ బడుతాయని,ఈ కార్యక్రమానికి బదులుగా మన వాళ్ళు ఎక్కువగా మంది పాల్గొని వర్షాలు, వరదల వల్ల ఇబ్బందులు పడుతున్నా వారికి మన మాల మహానాడు మరియు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందజేయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మీసాల సత్యం. మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు గోనుగొప్పుల లింగం. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోశాధికారి తలారి బాలరాజు. మాల మహానాడు జిల్లా నాయకులు ఎన్. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షురాలు మేకల లతని పరామర్శించిన

### -ఎం.ఎస్.పి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు



భద్రాచలం **(అఖండ భూమి)**

ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకత్వం మంగళవారం భద్రాచలం హాస్పిటల్లో మహాజన మహిళ జిల్లా అధ్యక్షురాలు మేకల లతను సందర్శించి పరామర్శించడం జరిగింది.మేకల లత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్శించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంఎస్పి ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ,కో కన్వీనర్ వంగూర్ రామ్మూర్తి మాదిగ జిల్లా గౌరవాధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ,బోయ జగన్నాథం మాదిగ ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులుగా అలవాల రాజా పెరియార్ మాదిగ,చెంగల గురునాథం మాదిగ బోయల వెంకటేశ్వర్ల మాదిగ ఇసంపల్లి కృష్ణ మాదిగ,చింతల మోహన్ రావు మాదిగ కొప్పుల తిరుపతి మాదిగ నల్లగట్ల తిరుపతి మాదిగ గంగాపురి శీను మాదిగ, మిర్యాల వెంకటేశ్వర్లు మాదిగ కొప్పుల మల్సూర్ మాదిగ జిల్లా కళామండలి నాయకులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు **(అఖండ భూమి)**

మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ నుండి విప్పలసింగారం మీదగా గాంధీనగర్ ఎస్బిఐ బ్యాంక్ దగ్గర నుండి ప్రవహించే వాగు మరియు రేగుల గండి నుండి ప్రవహించే కోడిపుంజుల వాగు వరద ముప్పుకు గురి అయిన ఇండ్లు మరియు శేషగిరి నగరు,విప్పలసింగారం, గాంధీనగర్ ఏరియా, ప్రజలను పరామర్శించి వారి ఇబ్బందులను తెలుసుకొని వరద ముప్పుకు గురి అయిన వారి ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని మీకు మేము అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,మాజీ ఏఎంసి డైరెక్టర్ ఆవుల సర్వేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు మండల రెవెన్యూ అధికారులు,పంచాయతీ అధికారులు,మణుగూరు మండల పోలీస్ అధికారులు,ఇరిగేషన్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ




సూర్యాపేట **(అఖండ భూమి)**

వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ఆదేశాను సారం వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా 3 వ రోజు సూర్యాపేట వాసవి క్లబ్ అద్యక్షులు చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి క్లబ్ కార్యాలయం వద్ద ఆలేటి ఆటం అనాధ ఆశ్రమము లో నివాసం ఉంటున్న నిరాశ్రాయుల నిమిత్తం నిత్యావసర సరుకులు బియ్యం,పప్పు,నూనె లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ .వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కే.సి.గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పుట్టిన రోజు నుండి వారం రోజుల పాటు సేవాకార్యక్రమాలు .నిరహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా అనాధ లనిమిత్తం నిత్యావసర సరుకుల పంపిణీ చేసినట్లు తెలిపారు.వాసవి క్లబ్ స్థాపించప్పటి నుండి దేశ,విదేశాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి పాలవరపు శ్రీశైలం కార్యదర్శి సోమ ఉపేందర్ వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ సెక్రటరీ వేణుమాధవ్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య జాయింట్ సెక్రటరీ బిక్కు మల్ల కృష్ణ జెడ్ సి బెలిధె శ్రీనివాసులు ఆర్.సి. జూలకంటి నాగరాజు ,ఐపిసిఐసిఆర్సిలు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

